

**అధ్యక్షులు**
**డీటర్ ఎఫ్. ఉఖ్‌డార్ఫ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వములో
రెండవ సలహాదారులు

# ఆయన సున్నితమైన హస్తములందు చుట్టబడుట

అనేకమంది ఇతరుల వలె, నేను కళ మరియు అందమైన రచనల చేత తరచుగా ప్రేరేపించబడ్డాను. డానిష్ కళాకారుడు ఫ్రాన్స్ ష్వార్జ్ చేత సృష్టించబడిన గెత్సేమనేలో వేదన పేరుగల అద్భుతమైన చిత్రలేఖనము యెదుట నేను నిలబడినప్పుడు అటువంటి ఒక సందర్భము అది.

ఈ బాధాకరమైన అందమైన చిత్రలేఖనము గెత్సేమనే వనములో రక్షకుడు మోకరించుటను చిత్రీకరించును. ఆయన ప్రార్థించినప్పుడు, ఆదరణ, పరలోక సహాయము, మరియు సహకారము నిస్తూ సున్నితమైన చేతులందు ఆయనను చుట్టుముట్టి ఆయన ప్రక్కన ఒక దూత నిలబడియున్నది.

ఈ పెయింటింగ్‌ను నేను ఎంతసేపు ధ్యానిస్తే, అంత నా హృదయము మరియు మనస్సు మృదువైన మరియు కృతజ్ఞతగల వ్యక్తపరచలేని భావనలతో పొంగును. లోక పాపములను తనపై తీసుకొనుట ద్వారా మర్త్యత్వము యొక్క గొప్ప పరిసమాప్తమైన కార్యమును ప్రారంభించినప్పుడు, అక్కడుండుట ఏవిధంగా ఉంటుందో కొంతవరకు నేను గ్రహించగలను. ఆయన పిల్లల కొరకు తండ్రి కలిగియున్న అంతములేని ప్రేమ మరియు కనికరమును బట్టి నేను ఆశ్చర్యపడుచున్నాను. సమస్త మానవాళి మరియు నా కొరకు పాపములేని కుమారుడు చేసిన దాని కొరకు లోతైన కృతజ్ఞతతో నేను ముంచివేయబడ్డాను.

**దేవుని కుమారుని యొక్క త్యాగము**

ప్రతీ సంవత్సరము ఈ సమయమందు మనము సమస్త మానవాళి కొరకు యేసు క్రీస్తు త్యాగమును జ్ఞాపకార్థముగా మరియు ధ్యానిస్తాము.

మన తరపున గెత్సేమనే నుండి గొల్గతా వరకు రక్షకుడు చేసినది గ్రహించుటకు నా సామర్థ్యమును మించినది. ఆయన మన పాపముల భారమును తనపై తీసుకున్నాడు మరియు ఆదాము యొక్క మొదటి పాపము కొరకు మాత్రమే కాదు ఎప్పటికీ జీవించిన బిలియన్ల బిలియన్ల జనుల పాపములు మరియు అతిక్రమముల కొరకు కూడ శాశ్వతమైన మరియు విమోచన క్రయధనము చెల్లించాడు. ఈ శాశ్వతమైన, పరిశుద్ధమైన త్యాగము “ఆ బాధ అందరికంటె గొప్పవాడు, దేవుడైన ఆయననే—బాధచేత వణికించెను, ప్రతి రంధ్రము నుండి రక్తము చింది, శరీరము మరియు ఆత్మ రెండును బాధపడునట్లు చేసెను” (సి మరియు ని 19:18).

ఆయన నా కొరకు బాధపడ్డారు.

ఆయన మీ కొరకు బాధపడ్డారు.

ఈ త్యాగము యొక్క ప్రశస్తమైన అర్థమును నేను ధ్యానించినప్పుడు కృతజ్ఞతతో నా ఆత్మ ఉప్పొంగుచున్నది. ఈ వరమును అంగీకరించు వారందరికి మరియు ఆయనకు తమ హృదయాలను వంచు వారు క్షమించబడగలరు మరియు వారి పాపములనుండి శుద్ధి చేయబడతారు, వారి పాపము

ఎంత నల్లనిదైనను లేక వారి భారము ఎంత అణచివేసేది అయినప్పటికిని క్షమించబడగలరని తెలుసుకొనుట నన్ను వినయునిగా చేయును.

మనము మరొకసారి మచ్చలేని వారిగా మరియు శుద్ధులుగా చేయబడగలము. మన ప్రియమైన రక్షకుని యొక్క నిత్య త్యాగము ద్వారా మనము విమోచింపబడగలము.

**మనల్ని ఎవరు ఓదార్చుతారు?**

మన ప్రభువు భరించిన దాని లోతును మనలో ఏ ఒక్కరు అనుభవించాల్సినవసరం లేనప్పటికిని, మనలో ప్రతిఒక్కరు మన స్వంత చీకటి మరియు చేదు గడియలు–మనము భరించలేనంత గొప్పదిగా కనబడు మన విచారము మరియు దుఃఖము గల సమయాలను కలిగియుంటాము. మన పాపముల భారము మరియు పశ్చాత్తాపము మనపై నిర్దయగా అణచివేయు సమయములుంటాయి.

అయినప్పటికిని, ఆ సమయములందు మనము మన హృదయాలను ప్రభువునకు పైకెత్తినప్పుడు, నిశ్చయముగా ఆయన తెలుసుకుంటారు మరియు గృహిస్తారు. వనములో మరియు సిలువపై మన కొరకు మిక్కిలి నిస్వార్ధ్యముగా బాధింపబడిన ఆయన ఇప్పుడు మనల్ని ఓదార్చకుండా విడిచిపెట్టరు. ఆయన మనల్ని బలపరుస్తారు, ప్రోత్సహిస్తారు, మరియు దీవిస్తారు. ఆయన తన మృదువైన హస్తములందు మనల్ని చుట్టముడతారు.

ఆయన మనకు దేవదూత కంటె ఎక్కువగా ఉంటారు.

ఆయన మనకు దీవించబడిన ఆదరణ, స్వస్థత, నిరీక్షణ, మరియు క్షమాపణను తెస్తారు.

ఏలయనగా ఆయన మన విమోచకుడు.

మనల్ని విడిపించువాడు.

మన కనికరముగల రక్షకుడు మరియు మన దీవించబడిన దేవుడు.

**వివరణలు**

1. ఫ్రాన్స్ ష్యువార్జ్ యొక్క అంత్యక్రియల వద్ద మాట్లాడిన యాజకుడు చెప్పాడు, "ఆయన కళ దైవికంగా అనుగ్రహింపబడింది మరియు అనేక ప్రసంగము కంటె యోగ్యమైనదిగా కనబడింది (Emmilie Buchanan-Whitlock, "History of Artists' Lives Gives Greater Context for Exhibit," *Deseret News*, Sept. 29, 2013, deseretnews.com).

---

**ఈ సందేశమునుండి బోధనలు**

మీరు బోధించకముందు, మీరు బోధించువారి ప్రత్యేక అవసరాలను మీరు గ్రహించుటకు సహాయపడుటకు ఆత్మ యొక్క నడిపింపును వెదకుము. అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉఖ్‌డార్ఫ్ యొక్క సందేశమునుండి సారాంశమును మీరు పంచుకొన్నప్పుడు, రక్షకుని మరియు ఆయన విమోచించు త్యాగమును గూర్చి సాక్ష్యమును వహించుము. వారికి ప్రాయశ్చిత్తఃము అనగా అర్ధమేమిటో మరియు వారి "చీకటి మరియు చేదు గడియల" యందు ప్రభువు యొక్క ఓదార్పును వారేవిధంగా అనుభూతిచెందారో మీరు బోధించువారిని అడుగుటకు ఆలోచించుము.

**యువత**

## యేసు క్రీస్తు ద్వారా విజయము

**పేరు దాచబడినది**

ఎక్కువగా తినే సమస్యను నేను కలిగియున్నాను. అమితంగా తినే నా పునరావృతంమైన సమస్యల ఫలితంగా గొప్ప నేర భావన, విసుగు, మరియు నిరాశ కలిగాయి. నా సమస్యను జయించుటకు నేను ప్రయత్నించినప్పుడు, నేను చాలా బలహీనంగా భావించాను.

రక్షకుని యొక్క ప్రాయశ్చిత్తఃము నన్ను రక్షించుట మాత్రమే కాదు కాని మనల్ని విమోచించును మరియు మనల్ని పరిపూర్ణులనుగా చేస్తుందన్న వాస్తవమును, మరియు అతిగా భుజించే నా సప్పష్టమైన అపరిపూర్ణమైన అలవాటుకు కూడ అన్వయిస్తుందని నేను చాలా కాలము నిర్లక్ష్యము చేసాను.

నా రక్షునికి నన్ను అప్పగించుకొనుటకు నిర్ణయించాను. నేను ప్రార్ధన చేసాను. నా బలహీనతను మరియు కృప కొరకు నా అవసరతను నేను మనఃపూర్వకంగా అంగీకరించాను, మరియు తరువాత రాబోయే రోజులో ఆయన దైవిక సహాయముతో నన్ను దీవించమని పరలోక తండ్రిని నేను అడిగాను. ఆ రాత్రి నేను తన కుమారునికి సహాయపడు లెక్కించలేని కోరికను మరియు తన చిత్తమును నెరవేర్చుటకు ప్రశ్నించలేని శక్తిని ఆయన కలిగియున్నారని ప్రేమగల తండ్రి యొక్క అభయమును నేను అనుభూతిచెందాను.

ఆ రాత్రి నుండి, ఆహారము నాపై అదేవిధమైన గాఢమైన ప్రభావమును కలిగిలేదు. నా విజయానికి కారణము యేసు క్రీస్తని నాకు తెలుసు. పౌలు వలె, నేను "నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను" (ఫిలిప్పీయులకు 4:13) అని నేర్చుకుంటున్నాను. మరియు పౌలు నుండి మరొక

పాఠమును నేను ఎన్నడూ మరవకుండుటకు ప్రయత్నిస్తున్నాను: “అయినను మన ప్రభువైన యేసు క్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక” (1 కొరింథీయులకు 15:57).

## పిల్లలు

### రక్షకుడు మిమ్మల్ని ఓదార్చును

అతడు లేక ఆమె రక్షకుని చేత ఓదార్చబడినప్పుడు సమయము గురించి ఒక కుటుంబ సభ్యుని లేక ఒక స్నేహితుని అడుగుము. రక్షకుడు మిమ్మల్ని ఓదార్చినప్పుడు సమయము గురించి ఆలోచించుటకు ప్రయత్నించుము. అనుభవమును వివరించు చిత్రమును మీరు గీసి దానిని మీ మంచము వద్ద వ్రేలాడదీయుము, ఆవిధంగా మిమ్మల్ని ఓదార్చుటకు యేసు క్రీస్తు ఎల్లప్పుడు అక్కడున్నారని మీకు గుర్తు చేయును.

© 2015 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/14. అనువాద ఆమోదము: 6/14. Translation of *First Presidency Message, March 2015* యొక్క అనువాదము. Telugu. 12583 421

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# యేసు క్రీస్తు యొక్క దైవిక మిషను: దీర్ఘశాంతము మరియు ఓపిక

ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువుము, మరియు ఏది పంచుకోవాలో తెలుసుకొనుటకు వెదకుము. రక్షకుని యొక్క జీవితమును మరియు మిషనును గ్రహించుట ఆయన యందు మీ విశ్వాసమును ఎలా వృద్ధి చేయును మరియు దర్శించు బోధన ద్వారా మీరు కావలికాయువారిని దీవించును? అదనపు సమాచారము కొరకు, చూడుము.

*రక్షకుని యొక్క మిషను దశలను వివరించు దర్శించి బోధించు సందేశముల పరంపరల యొక్క భాగమిది.*

ఓపిక తరచుగా ప్రశాంతమైన, నిష్క్రియాత్మక లక్షణముగా అనుకొనబడింది, కాని ప్రథమ అధ్యక్షత్వములో రెండవ సలహాదారులైన అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉఖ్‌డార్ఫ్ చెప్పినట్లుగా, "ఓపిక నిష్క్రియాత్మక పరిత్యాగం కాదు, లేక మన భయముల వలన చేయుటకు విఫలమయ్యేదికాదు. ఓపిక అనగా చురుకుగా వేచియుండుట మరియు సహించుట. దాని అర్ధము, మన హృదయ కోరికలు ఆలస్యమైనప్పుడు కూడ . . . దేనితోనైనా నిలిచియుండుట. ఓపిక కేవలము సహించుట మాత్రమే కాదు; అది బాగా సహించుట!"

మన మర్త్యత్వమునకు ముందు లోకములో, మన పరలోక తండ్రి—ఆయన ఆత్మ పిల్లలమైన—మన కొరకు ఒక ప్రణాళికను సిద్ధపరిచారు—మరియు భూమిమీద వచ్చు అవకాశమును బట్టి మనము సంతోషముతో కేకలు వేసాము (యోబు 38:7 చూడుము). మన భూలోక జీవితమందు ఆయన చిత్తముతో మనది కలుపుటకు మనము ఎన్నుకొన్నప్పుడు, ఆయన "అనేక ఆత్మల యొక్క రక్షణ కొరకు (ఆయన) చేతులలో ఒక సాధనముగా (మనల్ని) చేయును" (ఆల్మా 17:11).

అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉఖ్‌డార్ఫ్ కొనసాగించారు, "ఓపిక అనగా మార్చబడని దానిని అంగీకరించుట మరియు దానిని ధైర్యము, కృప, మరియు విశ్వాసముతో ఎదుర్కొనుట. దాని అర్ధము 'ఒక పిల్లవాడు తన తండ్రికి లోబడునట్లు కూడ అతనిపై చేయుటకు తగినవని ప్రభువు చూచు విషయములన్నిటికి లోబడుటకు ఇష్టపడుట' (మోషైయ 3:19). చివరకు, ఓపిక అనగా ఆవిధంగా చేయుట కష్టమైనప్పుడు కూడ, ప్రతీరోజులో ప్రతీ గడియలో 'దృఢముగాను మరియు కదలక ప్రభువు యొక్క ఆజ్ఞలను పాటించవలెను' (1 నీఫై 2:10)."[1]

### అదనపు లేఖనాలు

కీర్తనలు 40:1; గలతీయులకు 5:22–23; 2 పేతురు 1:6; ఆల్మా 17:11.

### లేఖనముల నుండి

మన భూలోక జీవితంలో, మనము "శ్రమలందు ఓపిక కలిగియుండవలెను, ఏలయనగా (మనము) అనేకం కలిగియుంటాము," అని లేఖనాలు మనకు చెప్పుచున్నాయి. తరువాత దేవుడు ఈ ఓదార్చు వాగ్దానమును మనకిచ్చుచున్నారు, "వాటిని సహించుము, ఏలయనగా, మీ దినముల ముగింపు వరకు, నేను మీతో వున్నాను" (సి మరియు ని 24:8).

క్రింది బైబిలు వృత్తాంతము ఓపిక మరియు విశ్వాసమునకు మాదిరి.

"అప్పుడు పండ్రెండేండ్లనుండి రక్తస్రావరోగముగల యొక్క స్త్రీ యెవని చేతను స్వస్థతనొదనిదై ఆయన వెనుకకు వచ్చి, ఆయన వస్త్రపు చెంగు ముట్టెను, వెంటనే ఆమె రక్తస్రావము నిలిచిపోయేను.

"యేసు ఎవడో నన్ను ముట్టెను, ప్రభావము నాలోనుండి వెడలిపోయినదని నాకు తెలిసినదనెను.

"తాను మరుగైయుండలేదని, ఆ స్త్రీ చూచి, వణకుచు వచ్చి ఆయన యెదుట సాగిలపడి, తాను ఎందునిమిత్తము ఆయన ముట్టెనో, వెంటనే తాను ఏలాగు స్వస్థపడెనో ఆ సంగతి ప్రజలందరియెదుట తెలియజెప్పెను.

"అందుకాయన –కుమారీ, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెను, సమాధానము గలదానవైపొమ్మని ఆమెతో చెప్పెను" (లూకా 8:43–48).

ఎవరి ప్రాయశ్చిత్తఃము మనల్ని స్వస్థపరచగలదో ఆ యేసు క్రీస్తును మనము సమీపించినప్పుడు, ఆమె వలె, మనము దీవెనలు మరియు ఓదార్పును, మరియు స్వస్థతను కూడ కనుగొనగలము.

### వివరణ


1. Dieter F. Uchtdorf, “Continue in Patience,” *Liahona*, May 2010, 57, 59.


## *దీనిని పరిగణించుము*

లూకా 8లో వృత్తాంతము నుండి, ఈ స్త్రీ యొక్క సంవత్సరాల ఓపిక మరియు తరువాత యేసు క్రీస్తునందు ఆమె విశ్వాసము ఏవిధంగా బహుమానమివ్వబడింది?


© 2015 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/14. అనువాద ఆమోదము: 6/14.



Translation of *Visiting Teaching Message, March 2015* యొక్క అనువాదము. Telugu. 12583 421